ప్రజాశక్తి
మంగళవారం 10 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వరద బాధితులతో మాట్లాడుతున్న మంత్రులు స్వామి, గొట్టిపాటి

వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం..

మంత్రులు స్వామి, గొట్టిపాటి

ప్రజాశక్తి-శింగరాయకొండ

వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ బాధితులకు భరోసానిచ్చారు. సోమవారం నాడు సుమారు మూడు గంటల పాటు వరద ప్రభావిత ప్రాంతాలు అయిన జక్కంపూడి కాలనీ, చిట్టినగర్, సితారా సెంటర్ ప్రాంతాల్లో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, స్వామి విస్తతంగా పర్యటించారు. మోకాళ్ల లోతు నీటిలో మంత్రులు ఇరువురు కలిసి బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు ప్రధానంగా విద్యుత్, నీటి సరఫరా లాంటి సమస్యలను మంత్రుల దష్టికి తీసుకొచ్చారు. వరద నీరు ఎక్కువగా ఉండడం కారణంగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యుత్‌ను నిలిపి వేసినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. జక్కంపూడి కాలనీలోని ప్రతీ బ్లాక్‌కు విద్యుత్‌ను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రాత్రికి పూర్తి స్థాయిలో విద్యుత్‌ను పునరుద్ధరించనున్నట్లు అధికారులు మంత్రులకు వివరించారు.

ముంపు బాధితులకు భోజనం, తాగు నీరు, పాలు ఎలా అందుతున్నాయో మంత్రులు బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. గతంలో ▶ 2లో

సందట్లో సడేమియా..!

- అధికారులు వరద సహాయక పనుల్లో..
- అక్రమార్కులు ఇసుక తరలింపులో..
- అటవీ భూములు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇసుక అక్రమ తవ్వకాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని అధికార యంత్రాంగం అంతా వరద సహాయక చర్యల్లో నిమగ్నమై లంక గ్రామాల్లో ఉన్నారు. వరదల కారణంగా ముంపునకు గురయిన ప్రాంతాల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడటంతో పాటు వారిని ఆదుకునే పనుల్లో ఉన్నారు. సందట్లో సడేమియా తరహాలో జిల్లాలో ఉన్న ఇసుక అక్రమార్కులు ఇదే అదనుగా భావించి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. జిల్లా పరిధిలో ఎక్కడా కూడా అధికారికంగా ఇసుక లభించడం లేదు. ఇసుక కోసం గుంటూరు జిల్లాలోని కృష్ణా పరివాహక ప్రాంతాల్లోని రీచ్‌ల వద్దకు వెళ్లి తెచ్చుకోవాల్సి ఉంది. ఈ కారణంగా ఇసుకకు బాగా డిమాండ్ ఏర్పడింది. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొందరు అధికార పార్టీ నేతలు రంగంలోకి దిగారు. గడిచిన ఐదేళ్ల కాలంలో వైసిపి నేతలతో తిరిగి ఇసుకను ఎలా అక్రమంగా తరలించాలో దగ్గర ఉండి చూసిన సదరు నేతలు ప్రస్తుతం అధికార పార్టీలో ఉండి ఇసుక అక్రమ దందాకు తెరలేపారు. ఇసుక ఎక్కడ ఎవరికి ఎంత కావాలో తెలుసుకొని ముందుగానే వారితో ఒప్పదం చేసుకుని రాత్రికిరాత్రి ఇసుకను తరలిస్తున్నారు. ఎక్కడ నుంచి ఇసుకను తీసేందుకు ▶ 2లో

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఇసుకను రవాణా చేసేవారు..

వాహనాలను రిజిస్టర్ చేసుకోవాలి: కలెక్టర్

5లో ▲

జేసీగా ప్రకార్‌జైన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్‌గా నియమితులైన ప్రకార్ జైన్ సోమవారం కలెక్టరేట్‌లో బాధ్యతలు తీసుకున్నారు. గత నెలాఖరులోనే బాపట్లకు జేసీగా నియమితులైన ప్రకార్‌జైన్ జిల్లాకు చేరుకున్నారు. అప్పటికే జిల్లాలోని లంకగ్రామాలలో వరద విపత్తు నిర్వహణ ప్రకటించడంతో జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళిని కొల్లూరులో కలుసుకుని బాధ్యతలు చేపట్టారు. సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరై వినతులు స్వీకరించారు.

జేసీ ప్రకార్‌జైన్

నాగార్జున సాగర్ నుంచి జిల్లా వాటా ఇవ్వాలి

- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు
- కలెక్టరేట్ వద్ద ఎస్‌కెఎం ధర్నా

ధర్నా చేస్తున్న రైతుసంఘాలు, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా ప్రకాశం జిల్లాకు రావాల్సిన సాగునీటిని విడుదల చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు, ప్రజా సంఘాల నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ నాగార్జున సాగర్ రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులని, నాగార్జున సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 31205 టిఎంసిలు అని తెలిపారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ఆయకట్ట 11,16,639 ఎకరాలని, అందులో 6,74,263 ఎకరాలు ఉమ్మడి గుంటూరు (మాగాణి–2,53,655, ఆరుతడి–4,20,608) 4,42,376 ఎకరాలు ఉమ్మడి ప్రకాశం (మాగాణి– 1,85,613, ఆరుతడి–2,56,763)లో ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ 531, 1977 డిసెంబర్ 19 ద్వారా 132 టిఎంసిలు కుడి కాలువకు, 132 టిఎంసిలు, ఎడమ కాలువకు, నీటి ఆవిరి నష్టాలకు 16 టిఎంసిలు మొత్తం 280 టిఎంసిలు పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. ఆయకట్టు విస్తీర్ణం ప్రాతిపదికన గుంటూరు జిల్లాకు సుమారు 79 టిఎంసిలు, ప్రకాశం జిల్లాకు 53 టిఎంసిలు కేటాయించిందన్నారు. ఇందులో నీటి నష్టాలు 20 శాతం తీసివేయాల్సి ఉంటుందని నిపుణుల భావిస్తున్నారన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు 63 టిఎంసిలు, ప్రకాశం జిల్లాకు 42 టి. ఎం.సిలు వాటాగా వస్తాయన్నారు.

2018–19 సంవత్సరంలో 30.69 టిఎంసిలు సాగునీరు ఇవ్వగా 3,65,625 ఎకరాలు సాగయిందన్నారు. ప్రకాశం జిల్లా వాటాగా రావలసిన నీళ్లు ▶ 2లో

44 ప్రజాశక్తి
ప్రజాశక్తికి 44 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనారోగ్య కారణమేదైనా అత్యవసర సేవల కొరకు
ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
ఉపాస్ హార్ట్‌కేర్ సెంటర్

అంతర్జాతీయ ప్రమాణాలు కలిగి
అత్యుత్తమ ఫలితాలతో
24 గం॥లు
అత్యవసర సేవలను అందిస్తుంది.
అత్యాధునిక
క్యాథ్‌ల్యాబ్
సేవలు అందరికి అందుబాటులో...
బచ్చల బాలయ్య కళ్యాణమండపం దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్ ఒంగోలు
08592-225500, 7207950541
పాత రాజమ్మ హాస్పిటల్ కాంపౌండ్, రాజధాని హోటల్ దగ్గర సంతపేట, ఒంగోలు.
7207950542, 7207950543,

సందట్లో సడేమియా..!

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం ఉందో పగలు చూసుకొని రాత్రి సమయంలో ట్రాక్టర్లు, ఒక జెసిబిని తీసుకెళ్లి తెల్లారే వరకు ఇసుకను తరలిస్తున్నారు. జిల్లాలో సముద్రతీర ప్రాంతంలో ఉన్న అటవీశాఖకు చెందిన భూములు, ఫ్లుయిట్‌కట్‌లు, అసైన్డ్ భూముల్లో అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఈ వరదల సమయంలోనే వాడరేవు రోడ్డులో ఉన్న నగరవనం వెనుక వైపు ఉన్న భూములతో పాటు, ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్‌లో వాడరేవు, కొత్తపాలెం సమీపంలోని ఆర్‌అండ్‌బి బ్రిడ్జి దగ్గర, కోస్టల్ రెగ్యులేటరీ జోన్ పరిధిలో సీఆర్‌జెడ్‌కు అతి సమీపంలో జెసిబి, ట్రాక్టర్లను వినియోగించి అక్రమ ఇసుక తవ్వకాలు జరిపారు. చీరాల, బాపట్ల, కర్లపాలెం మండలాల పరిధిలోని చింతాయపాలెం, బోలాయపాలెం, నల్లమోతువారిపాలెం, నర్రావారిపాలెం, దమ్మనవారిపాలెం, దుండివారిపాలెం, నక్కలవారిపాలెం, దేవినూతల, పుల్లయ్యపాలెం, కావూరివారిపాలెం తదితర గ్రామాల పరిధిలో ఇసుక, బుసక, మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. జిల్లాలో ఉన్న స్ట్రయిట్‌కట్‌లకు సంబంధించిన కట్టలను అక్రమార్కులు ఇసుక కోసం కొల్లగొట్టడం వల్ల తుపాన్లు, భారీవర్షాల సమయంలో వరదనీరు సమీప గ్రామాలను ముంచే ప్రమాదం ఉంది. స్ట్రయిట్‌కట్‌లు బలహీనపడుతున్నాయి. జిల్లాలో ఉన్న ఇసుకను గతంలోనే ఊడ్చేశారు. ప్రస్తుతం స్ట్రయిట్‌కట్‌లకు సంబంధించిన ఎత్తైన కట్టలు, కాలువల గట్లు, అటవీశాఖకు చెందిన భూముల్లోనే ఇసుక అందుబాటులో ఉంది. రెవెన్యూ, మైనింగ్, డ్రైనేజీ అధికారులు పట్టించుకోకపోతే వరదల సమయంలో ప్రమాదం పొంచి ఉన్నట్లే.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అధికారులు ఇసుక అక్రమార్కులను గుర్తించినప్పటికీ వారి నుంచి జరిమానాలు ఏమి వసూలు చేయలేదు. డిమాండ్ నోటీసులు మాత్రమే ఇచ్చారు. దీంతో ఇసుకను అక్రమమార్గాల్లో తరలిస్తున్న వారు ఎలాంటి జంకు లేకుండా యధేశ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటికయినా అధికారులు జిల్లాలో ఇసుకను అందుబాటులోకి తేవడంతో పాటు ఇసుకను అక్రమ మార్గాల్లో తరలిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాల్సి ఉంది.

నాగార్జున సాగర్ నుంచి

జిల్లా వాటా ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

42 టిఎంసిలని, వచ్చింది కేవలం 30.69 టిఎంసిలు మాత్రమేనని తెలిపారు. మిగిలిన 12 టిఎంసిల నీటిని ఉమ్మడి గుంటూరు జిల్లా అక్రమంగా వాడుకొంటున్నారన్నారు. ప్రకాశం జిల్లాలో వరిసాగు విస్తీర్ణం క్రమక్రమంగా దిగజారి గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో పాడి పశువుల మేతకు ఉపయోగపడే వరిగడ్డికి తీవ్రకొరత ఏర్పడిందన్నారు. ఇతర జిల్లాలకు వెళ్లి అత్యధిక ధరలకు తెచ్చుకొనే దుస్థితి ఉందన్నారు. సాగర్‌లో 2005లో 540 అడుగుల నీటిమట్టం ఉన్నప్పుడు ప్రకాశం జిల్లాలో వరిసాగుకు నీరివ్వగా రిజర్వాయర్ పొంగి పొరలుతుంటే (పూర్తి నీటి మట్టం 590 అడుగులు) ఈ సంవత్సరం ఆరుతడులకు మాత్రమే నీరిస్తామనడంతో రైతులు, పాడి పశువుల పోషకదార్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వ పునరాలోచించి ప్రకాశం జిల్లా వాటాగా రావాల్సిన సాగునీటిని తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలతను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.హనుమారెడ్డి, అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, అఖిల భారత విప్లవ రైతు సంఘం నాయకులు బి.సుబ్బారావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ నాయకులు మండవ శ్రీనివాసరావు, ధూళిపాళ్ళ వీరనారాయణ, ఒఎపి జిల్లా నాయకులు దాసరి సుందరం, ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు, శిరిగిరి శ్రీనివాసరావు, ఎన్.రాములు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజంపేట మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు

I.A.No : 294/2023
M.V.O.P.No :15/2019

ఆలం శ్రీదేవి మరియు 2 Others. ...పిటీషనర్స్
V/s
R. శివప్రసాద్, S/o పెద్ద శంకరయ్య, D.No:4-200-A, సత్యనారాయణపురం, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ...రెస్పాండెంట్-3

R-3కి నోటీసు

పై కనిన పిటిషనర్లు యాక్సిడెంట్ క్లెయిమ్ కొరకు పై కోర్టు నందు పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ డిస్మిస్ అయిన కారణం వలన రెస్టోరేషన్ కొరకు 240 రోజులు డిలేని కండోన్ చేయమని పై పిటీషన్ దాఖలు చేసియున్నారు. 3వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు 20-09-2024 వ తేదీన వాయిదా ఉన్నది. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుకొనవలయును. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By order of the Court//
P.SURESH KUMAR,
Advocate for petitioners,
Rajampet.

మహారాజశ్రీ రాజంపేట మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు

I.A.No: 295/2023
M.V.O.P. No: 15/2019

ఆలం శ్రీదేవి మరియు 2 others ...పిటీషనర్స్
V/s
R. శివప్రసాద్, S/o పెద్ద శంకరయ్య, D.No:4-200-A, సత్యనారాయణపురం, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ...రెస్పాండెంట్-3

R-3కి నోటీసు

పై కనిన పిటిషనర్లు యాక్సిడెంట్ క్లెయిమ్ కొరకు పై కోర్టు నందు పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ డిస్మిస్ అయిన కారణం వలన రెస్టోరేషన్ కొరకు పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. 3వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు 20-09-2024 వ తేదీన వాయిదా ఉన్నది. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుకొనవలయును. లేనంతట మీ పరోక్షము న తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By order of the Court//
P. SURESH KUMAR,
Advocate for petitioners
Rajampet.

అన్ని విధాలా ఆదుకుంటాం..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నడూ విజయవాడ ఈ రకంగా ముంపునకు గురికావడం చూడలేదని అన్నారు. ముంపు బారినపడిన ప్రతి ఒక్కరినీ రాష్ట్రప్రభుత్వం పరిహారం అందించి ఆదుకుంటుందని మంత్రులు పేర్కొన్నారు. మరో వైపు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్థానికంగా విద్యుత్ అధికారులు చేపడుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చవితి పందిళ్ల సందర్శన

ప్రజాశక్తి-దర్శి

వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్లను తెలుగుదేశం పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సందర్శించారు. డాక్టర్ లక్ష్మితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, తెలుగుదేశం, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK KARIMA** D.No. 1-390-2, 1st line, Prakasam colony, Ongole, Prakasam District, Andhra Pradesh. I, SHAIK KARIMA Have Changed My Name from **SHAIK KARIMA** (OLD NAME) to **SHAIK AZIZ KARIMUNNISA** (NEW NAME) W/o. SHAIK JILANI. Here after my name is known as **SHAIK AZIZ KARIMUNNISA.**

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

మధ్య:
ఆవుల శ్రీనివాస రావు ...వాది
మరియు
దండప్రోలు నాగబాబు, తండ్రి రత్తయ్య, హిందూ, వయసు 42 సం డోర్ నెం,1-7-7, గాంధీ నగర్ పేరాల చీరాల, బాపట్ల జిల్లా, ... ప్రతివాది

ఇందలి వాది. ప్రతివాదిపై ప్రామిసరి నోటు తాలూకు పైకమును వసూలు చేసుకొనుటకై పై కోర్టు వారి ఎదుట దావానెం:426/2022 దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టువారు అనేక పర్యాయములు మీకు సమన్లు, నోటీసులు పంపననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల ది23-09-2024న వాయిదా ఉన్నది. ఆ రోజు ఉదయం 10.30 ని.లకు మీరు కానీ, మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు పై కోర్టువారి ఎదుట తెలుపవలెను. లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో//
వాయిదా తేదీ: 23-09-2024.

అయినంపూడి పవన్ కుమార్
పేర్లి సాంబయ్య
వాది తరపు న్యాయవాదులు
చీరాల
సెల్ నెం: 97031 52119

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు – ఒంగోలు

I.A.No.1636/2022
O.S. No.1128/2021

యోగి చంద్రకళ ... పిటిషనరు/వాది
Vs
బొమ్మిశెట్టి నరేష్ బాబు... రెస్పాండెంటు/ డిఫెండెంట్

To.
బొమ్మిశెట్టి నరేష్ బాబు, S/o. రామమోహన్ రావు, జూనియర్ అసిస్టెంటు, Z.P. హైస్కూలు, ఉప్పుగుండూరు, N.G. Padu (M), ప్రకాశం జిల్లా, సరిసైడింగ్, కర్నూల్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా

పై నెంబరు కేసులో వాది మీ ఇంటిపేరును మార్చవలెనని కోరుచూ పిటిషను దాఖలు చేయగా మీకు ఎన్నిపర్యాయములు నోటీసు పంపిననూ జారీ కానందున పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున మీరు వాయిదా తేదీ: 25-09-2024 ఉదయం: 10-00 గం.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఒంగోలు
తేది : 09-09-2024

ఇట్లు
కోలా శివ ప్రసాద్
చావలి రమేష్ బాబు
న్యాయవాదులు, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:269/2023

గోపిశెట్టి మాలకొండ స్వామి ...వాది
వర్సెస్
కొండవీటి రాంప్రసాద్ ... ప్రతివాదిటు,
కొండవీటి రామ్ ప్రసాద్ తండ్రి నిమ్మేశ్వరరావు, పొదిలి టౌన్, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా. అనువారికి,

పై నంబరు దావాలో పరిహారం నిమిత్తం, వాది నీ మీద దావా దాఖలు చేసినందున నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసులు పంపించిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారు నీ నోటీసు నిమిత్తం వాయిదా తేదీ: 17-09-2024ది అయి ఉన్నది. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు నీవు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా కాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకోనగలరు. లేనిచో నీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ: 17-09-2024
పొదిలి
తేది:09-09-20234

ఇట్లు
మేకల వెంకటకిషోర్,
అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా,
సెల్ :6305297148.

మహాజన సభ సమావేశపు నోటీసు

ఇందుమూలముగా ది యర్రగొండపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ రిజిష్టర్ నెం. OA 274 యర్రగొండపాలెం, యర్రగొండపాలెం మండలం యొక్క సంఘ సభ్యులందరికీ తెలియచేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొనిన ఎజెండాలోని వివిధ అంశములు మీద చర్చించుటకు తేది 22-09-2024 ఆదివారము ఉదయం 11.00 గంటలకు సంఘ ఆవరణలో జరుగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక సభ్యులందరు హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా..
1. సంఘమునకు సంబంధించిన లాభ, నష్టముల ఖాతా
2. సంఘములో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదామీరిన అప్పుల గురించి
3. కెవైసి మెంబర్స్ డిటెల్స్ 20-09-2024 నాటికి ఇవ్వని వారి యొక్క ఖాతాను సస్పెన్స్ అకౌంట్‌లో ఉంచు విషయం గురించి
4. సంఘం అఫిషియల్ పర్సన్-ఇంచార్జి గారి ఆదేశాల ప్రకారం ఇతర విషయములు చర్చించుట గురించి

ఇట్లు
ఎం.సంజీవ్ కుమార్
అఫిషియల్ పర్సన్ - ఇంచార్జి
యర్రగొండపాలెం PACS

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది

మార్కాపురం మండలం ఎల్పీఎస్ నగర్ పరిధిలోని సర్వే నెంబరు. 517 లో ఎ.11.07 సె.విస్తీర్ణం కలిగిన భూమి సింగంశెట్టి సత్యనారాయణ, తండ్రి మామిళ్ళయ్యకు చెందినది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్. 735/2007. ఈ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు హనుమాన్ జంక్షన్ (కుంట) పెద్దారవీడు మండల పరిధిలో పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల తమకు అందజేయగలరు.

ఇట్లు
సింగంశెట్టి సత్యనారాయణ
సెల్: 9959522411.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి వారి న్యాయస్థానంలో ఒంగోలు వారి ఎదుట ప్రకాశం జిల్లా

DOP NO : 18/2023

Between
మాచవరపు చైతన్య .... పిటిషనర్
వర్సెస్
మేళం జ్ఞాన దీపిక ... రెస్పాండెంట్
To
మేళం జ్ఞాన దీపిక,భర్త మాచవరపు చైతన్య, D/O మేళం జ్ఞాన ఆనంద్, వయస్సు 30 సంవత్సరాలు, క్రిస్టియన్, R/O ఎన్టీఆర్ నగర్, చీరాల, **ప్రస్తుతం బాపట్ల జిల్లా.**

పై నెంబర్ కేసులో ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా మీకు నోటీసు లు పంపినప్పటికీ మీరు ఏదో రకంగా తిప్పి పంపుచున్నందున న్యాయస్థానం వారి ఉత్తర్వుల ప్రకారం తేదీ 13-09-2024న వాయిదా అయియున్నది కావున ఆ రోజు ఉదయం 10.30 గంటలకు శ్రీయుత ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి వారి ఎదుట మీరు హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది లేనియెడల మీ పరోక్షమున వాజ్యం తీర్మానించబడునని తెలుసుకొనేది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఒంగోలు
తేది : 09-09-2024

పిటిషనర్ తరపు అడ్వకేట్స్
ధారా వెంకటేశ్వర వశిష్ట
నూతలపాటి ఇన్నయ్య బాబు
దార్నాసి హరిబాబు
రూం నెంబర్ 4 బి బ్లాక్ కోర్టు కాంప్లెక్స్
ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి.నెం.76/2023
ఓ.యస్.నెం.182/2017

మధ్యలో :
ఆళ్ళ నాగేశ్వరరావు ...డి.హెచ్.ఆర్
మరియు
వేజెండ్ల వెంకటేశ్వర్లు ...జె.డి.ఆర్
టు :-
వేజెండ్ల వెంకటేశ్వర్లు, తండ్రి గంగయ్య, నివాసం – డోరు నెం.32-54-138, సాయి అరుణాచలం అపార్ట్‌మెంట్, రోడ్డు నెం.3, యన్.జి.ఓ.కాలనీ, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నంబరు ఇ.పి.లో జె.డి.ఆర్ అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా U/Order 21, Rule 54 నోటీసులు పంపిననూ, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు U/Order 21, Rule 54 నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 24.09.2024న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 24-09-2024. ఇట్లు
గుడిపూడి సురేంద్ర, B.Sc., LL.B.,
యం.ప్రమోద్,
జె.అనిల్ కుమార్
డి.హెచ్.ఆర్ తరపున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

సందీప్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

తాడు గొంతుకు బిగుసుకొని మోటార్ సైక్లిస్టు మృతి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

రోడ్డుకి అడ్డంగా కట్టిన తాడు గొంతుకు బిగుసుకొని మోటారు సైక్లిస్టు మృతి చెందిన సంఘటన మండలంలోని పేర్నమిట్టలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. పేర్నమిట్ట డౌన్‌లో ఆకుల వారి వీధి ప్రాంగణం సమీపంలో వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి దారికి అడ్డంగా తాడు కట్టారు. పేర్నమిట్ట క్రిస్టియన్ పాలేనికి చెందిన బుట్టి సందీప్(19) తాగునీటి కోసం వాటర్ క్యాన్‌ని తీసుకొని బైక్‌పై వెళ్తుండగా దారికి అడ్డంగా కట్టిన తాడు గొంతుకు బిగుసుకొని ప్రమాదంలో మృతి చెందాడు. స్థానిక ఆర్ఎంపీ వైద్యులు సందీప్‌ను పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సందీప్ గొంతుకు తాడు తగిలి బిగుసుకొని ఎగిరి రోడ్డుపై పడటంతో తల, మొహం వద్ద గాయాలై మృతి చెందాడు. సందీప్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో క్రిస్టియన్ పాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ట్రాన్స్‌ఫార్మర్లలో రాగితీగ చోరీ

ప్రజాశక్తి-దొనకొండ

మండలంలోని వెంక టాపురం గ్రామంలో గత వైసీపీ ప్రభుత్వంలో ఏర్పా టు చేసిన జగనన్న కాలనీ లోని మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో రాగితీగ ఆదివారం అపహరణకు గురయింది. అందిన సమా చారం మేరకు.. ఇళ్లస్థలాల పంపిణీ నిమిత్తం గ్రామంలో 50 ప్లాట్లతో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో మౌలిక వసతుల్లో భాగంగా 16 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మూడు ఏర్పాటు చేశారు. ఆదివారం దొంగలు మూడు ట్రాన్స్‌ఫార్మర్లను చాకచక్యంగా దించి పగులగొట్టి లోపలున్న విలువైన రాగితీగను దొంగిలించుకెళ్లారు. ఇళ్లపట్టాలు పొందిన లబ్ధిదారుల్లో ఒక్కరు మాత్రమే ఇక్కడ ఇల్లు నిర్మించుకొని ఉంటున్నారు. కాలనీలో వేసిన బోరులో మంచినీరు సమృద్ధిగా ఉండటంతో ప్రతిరోజూ ట్యాంకర్ల ద్వారా ఆ బోరు నీటిని గ్రామస్తులకు సరఫరా చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ జరిగి కరెంట్ సరఫరా నిలిచిపోవటంతో మంచినీటి సరఫరా విషయమై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ ఏఈ నాగూర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

మండల కేంద్రమైన నాగులుప్పలపాడు శివారులో సోమవారం అక్రమంగా మద్యం అమ్ముతున్న శ్రీను అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. అతని వద్ద 25 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కింద పడిపోయిన టమాటాలు

అదుపుతప్పి లారీ బోల్తా

ప్రజాశక్తి - మద్దిపాడు

టమాటా లారీ బోల్తా పడింది. ఈ ఘటన మండల పరిధిలోని గుండ్లపల్లిలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఒంగోలు నుండి గుంటూరుకు టమోటా లోడుతో వెళ్తున్న లారీ గుండ్లపల్లి బ్రిడ్జిపై వచ్చేసరికి ముందు వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోల్తా కొట్టింది. టమోటాలు కొంతమేర కింద పడ్డాయి. ఘటన స్థలాన్ని ఎస్సై శివరామయ్య పరిశీలించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఎస్ఐ పర్యవేక్షించారు.

సందడిగా గణేష్ నిమజ్జనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

పాకల తీరంలో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

శింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరంలో సోమవారం గణేష్ నిమజ్జనాల కార్య క్రమం సందడిగా జరిగింది. కొండపి, కందుకూరు, కనిగిరి నియోజకవర్గాల నుంచి విగ్రహాలు భారీగా వచ్చాయి. సిఐ హజరత్తయ్య, ఎస్ఐ బి.మహేంద్ర, మెరైన్ ఎస్ఐ ఎస్‌కె.షరీఫ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. పోలీసులు సముద్రంలో ప్రమాద హెచ్చరికలు కూడా జారీ చేశారు.

యర్రగొండపాలెం: గత మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులు సోమవారం నిమజ్జనానికి బయ లుదేరారు. ప్రత్యేక మండపాల్లో పూజలు నిర్వహించగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకు న్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని ప్రధాన వీధులలో ఉన్న మూడు వినాయకుని విగ్రహాలను అధికారుల ఆంక్షల నడుమ మండపాలు ఏర్పాటు చేసుకుని పూజలు నిర్వహించారు. మండపాల నుంచి ప్రత్యేక వాహనాల్లో నిమజ్జనం చేసేందుకు వినియకుని విగ్రహాలను తరలించారు. పట్టణంలోని వీధుల్లో ఉత్సవం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కొమరోలు: కొమరోలు మండలం తాతిరెడ్డి పల్లె గ్రామంలోని ఎస్సీ పాలెంలో గణేశుని లడ్డుని రూ.43,100కు ఎంపీటీసీ తిరుపతి రాజు దంపతులు కైవసం చేసుకున్నారు. రాజుపాలెం పంచాయతీ ద్వారక చర్లలో అల్లం ఆంజనేయులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొమరోలు పట్టణంలోని లడ్డును సిమెంట్ షాప్ వెంకటరెడ్డి, జయకృష్ణ, సముద్రాల వెంకటేశ్వర్లు కలిసి రూ.25 వేలకు చేజిక్కించుకున్నారు. గోపాలపల్లిలో రూ.18 వేలకు బుర్ర ఈశ్వరమ్మ చేజిక్కించుకున్నారు. కొమరోలు శివాజీ నగర్‌లో రూ.9,500కు జాజం మణికంఠ చేతికించుకున్నారు. తిమ్మారెడ్డి పల్లెలో రూ.10,500కు కదం వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు. అనంతరం కొమరోలులోని గణేష్ విగ్రహాలు చెరువులో నిమజ్జనం చేశారు.

గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి సారించాలి

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

గిద్దలూరు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యత పాటించకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. సోమవారం గిద్దలూరు పట్టణం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాణ్యతా లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వ ఆదేశాలను అధికారులు తప్పనిసరిగా అమలు పరచాలన్నారు. గ్రామాల్లో పెండింగ్, అసంపూర్తిగా ఉన్న పనులు, త్రాగునీరు, రహదారుల సమస్యలను పరిష్కారం చేయాలని, గ్రామాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని, వర్షాకాల సమయంలో వారికి తగిన సూచనలు ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభాలకు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్న ప్రతీ కార్యక్రమం గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమేనని, అందుకోసం ప్రతీ అధికారి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల ఎంపీడీవోలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన

డాక్టర్ నూకసాని బాలాజీ

మాట్లాడుతున్న నూకసాని బాలాజీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో గత ఐదేళ్ళు టెర్రరిస్ట్ వైసిపి పాలన కొనసాగిందని, నేడు అభివృద్ధి లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్పీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో నూకసాని బాలాజీ మాట్లాడారు. ప్రజా నాయకుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు జరిగి నేటికి ఏడాది పూర్తయిందన్నారు. చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారని, నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత ఆయన ప్రత్యేకతలని తెలిపారు. చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే అన్ని వర్గాలకు చెందిన రాష్ట్ర ప్రజలందరూ ఖండించారని, అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయన్నారు. దేశవ్యాప్తంగా, 70 దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావ ప్రదర్శనలు చేశారని గుర్తు చేశారు. 4 దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఎటువంటి మచ్చలేని నారా చంద్రబాబునాయుడుని జగన్ రెడ్డి తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేసి నేటికి ఏడాది అవుతోందన్నారు. 53 రోజులపాటు రాజమండ్రి జైలులో మొదట ఎటువంటి వసతులు లేకుండా తీవ్ర వేధింపులకు గురిచేశారన్నారు. న్యాయస్థానం ఆదేశంతోనే కనీస వసతులు ఏర్పాటు చేశారని, వైసిపి అవినీతి అరాచకాలకు అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర ప్రజలు చరిత్రను నిలిచిపోయేలా వైసీపీని 11 సీట్లకే పరిమితం చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తీర్పు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. 16347 ఉద్యోగాలతో మెగా డీయస్సీ, స్కిల్ సెన్సస్, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, శరవేగంగా ప్రజా రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం వంటి వాటిపై దష్టి పెట్టింది. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివద్దే ధ్యేయంగా ముందుకు వెళుతోందనీ నూకసాని తెలిపారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ అంకమ్మరావు

ట్యాంకు నుంచి జారిపడి కూలీ మృతి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

ప్రమాదవశాత్తు నూతనంగా నిర్మిస్తున్న వాటర్ స్టోరేజ్ ట్యాంక్ పైనుంచి జారిపడి యువకుడు మృతి చెందిన ఘటన మండలం జమ్మనపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. మార్కాపురం గ్రామీణ పోలీసులు తెలిపిన వివరముల ప్రకారం జమ్మనపల్లి గ్రామ సమీపంలో ఉన్న వెలిగొండ ప్రాజెక్టు ఆనకట్ట పైన నిర్మిస్తున్న వాటర్ స్టోరేజ్ ట్యాంక్ (ఇంటెక్ వెల్) పై వెస్ట్ బెంగాల్‌కి చెందిన కొంతమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ క్రమంలో రధియా పహన్ (26) అనే యువకుడు వాటర్ స్టోరేజ్ ట్యాంకుపై పని చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో రదియా పహన్ తలకు తీవ్ర గాయం కావడంతో సహచర కూలీలు హుటాహుటిన ఆటోలో మార్కాపురం సర్వజన వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటన గురించి సమాచారం అందుకున్న గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అంకమ్మరావు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం వైద్యశాలకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంకమ్మరావు తెలిపారు.

రోడ్డు దాటుతుండగా..

లారీ ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి

ప్రజాశక్తి - కంభం రూరల్

కంభం బైపాస్ రోడ్డు వద్ద రోడ్డు దాటుతుండగా మినీ లారీ ఢీకొనడంతో సెక్యూరిటీ గార్డు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కందులాపురం సెంటర్లోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న గొట్టం అబ్రహం సోమవారం విధులకు వస్తూ రోడ్డు దాటుతుండగా గిద్దలూరు వైపు నుండి మిర్చి లోడుతో వస్తున్న మినీ లారీ ఢీకొట్టింది. ఈ లారీ దద్దవాడ నుండి మిర్చి లోడుతో గుంటూరు వెళుతున్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన బ్రహ్మానాయుడు

బైకుని ఢీకొన్న కారు

ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-టంగుటూరు

మోటారు సైకిల్‌ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన జాతీయరహదారిపై వల్లూ ఫ్లై ఓవరు వద్ద జరిగింది. ఎస్ఐ నాగమల్లేశ్వరరావు కథనం మేరకు.. జరుగుమల్లి మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన సవలం బ్రహ్మానాయుడు, వెంకట్రావు తమ మోటారు సైకిల్‌పై వెళుతుండగా వల్లూరు ఫ్లైఓవరు వద్ద కారు సడన్‌గా రివర్స్‌లో వెనక వైపు వస్తూ బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న బ్రహ్మానాయుడు, వెంకట్రావులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్య చికిత్స కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఎస్ఐ నామమల్లేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



విరాళం ఇస్తున్న తాళ్లూరి బాబురావు భార్య రాజేశ్వరి

ప్రజాశక్తి - అద్దంకి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయవాడ, రేపల్లె, భట్టిప్రోలు లంక గ్రామాల్లో ఇళ్లల్లోకి నీరు చేరి సర్వం కోల్పోయిన బాధిత ప్రజలను ఆదుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. పట్టణానికి చెందిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి తాళ్లూరు బాబురావు, రాజేశ్వరి దంపతులు సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లుకు రూ.15వేల విలువైన చెక్కును అందజేశారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే వీరు తమ వంతు సహాయంగా ఉండేందుకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాబురావు దంపతులకు సిపిఎం మండల కమిటీ అభినందనలు తెలిపారు.

పంగులూరు : విజయవాడ వరద బాధితుల కోసం పంగులూరులో ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించినట్లు విరాళాల సేకరణ కన్వీనర్ తాళ్ళూరి రామాంజనేయులు సోమవారం తెలిపారు. ఆదివారం పంగులూరు గ్రామంలోని బొడ్డురాయి సెంటర్ నుండి ప్రారంభించారు. చిన్న మల్లవరం రోడ్ చివరి వరకు రోడ్డుకి ఇరువైపుల, సాయంత్రం స్థానిక వేణుగోపాల స్వామి గుడివద్ద నుండి ఇంకొల్లు వెళ్లే రోడ్డు చివరి వరకు దాతల నుండి ఒక్క రోజులోనే రూ.35వేల నగదు రూపేణా సేకరించినట్లు తెలిపారు. కనీసం తమవంతు ఒక రూ.లక్ష వరకు సేకరించాలని ఆలోచన ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని మరో మూడు రోజులు పాటు కొనసాగిస్తామని అన్నారు. ఈ విరాళాల సేకరణలో తాళ్ళూరి రామాంజనేయులు, బాచిన శ్రీనివాసరావు (దేవుడు శ్రీను), వడ్డెంపూడి హనుమంతరావు, పఠాన్ అబ్దుల్ రఫీ, చిలుకూరి మాధవి, బాచిన కృష్ణ పాల్గొన్నారు.

పంగులూరులో విరాళాలు సేకరిస్తున్న నేతలు

ప్రతిభకు మెరుగులు దిద్దేందుకు ఆర్‌బిఐ శ్రీకారం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించి 90ఏళ్ల గడుస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆర్‌బిఐ నిర్వహించే పోటీలకు సంబంధించిన గోడ పత్రాలను సోమవారం ఆయన విడుదల చేశారు. విద్యార్థుల ప్రతిభకు మెరుగులు దిద్దడానికి ఆర్‌బిఐ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గ్రాడ్యుయేషన్ విద్యనభ్యసించే విద్యార్థులకు మాత్రమే క్విజ్ పోటీలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలు జరుగుతాయన్నారు. ఈనెల 17లోగా తమ పేర్లు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పేర్ల నమోదుకు ఎలాంటి రుసుము లేదన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి అనుమతి ఉంటుందన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిగా రూ.2లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.1.50 లక్షలు, తృతీయ బహుమతి రూ.1లక్ష ఆర్‌బిఐ ప్రకటించిందన్నారు. తదుపరి జోనల్ స్థాయిలో (ఐదు రాష్ట్రాల స్థాయిలో) పోటీలు జరుగుతాయని, అర్హులైన వారు తదుపరి జాతీయస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఈ పోటీలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు, వసతి సౌకర్యం ఆర్‌బిఐ కల్పిస్తుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు సమాచారాన్ని తెలియపరచాలన్నారు. డిఆర్‌ఒ సిహెచ్ సత్తిబాబు, ఎల్‌డిఎం శివకృష్ణ, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గోడపత్రాలు విడుదల చేస్తున్న కలెక్టర్ జెవి మురళి

అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం..: ఆనందబాబు

ప్రజాశక్తి - వేమూరు

అకాల వర్షం వల్ల నష్టపోయిన పంట పొలాలను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సోమవారం పరిశీలించారు. చుండూరు మండలంలోని మండూరు, ఆలపాడు, వేమూరు మండలం కోడిపర్రు,పెనుమర్రు, అబ్బనగూడవల్లి, కొల్లూరు మండలం రావికంపాడు గ్రామాల్లో భారీ వర్షాలకు ముంపుకు గురై నేటికీ నీరు తగ్గక చెరువుగా మారిన పంట పొలాలను పరిశీలించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల నష్టపోయిన పంట పొలాలను ప్రభుత్వ నమోదు చేసి దెబ్బతిన్న ప్రతి ఒక్కరికి నష్ట పరిహారం అందిస్తుందని అన్నారు. పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వంకు నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రకృతి విపత్తులు సంభవించి నప్పుడు అటువైపు కూడా వైసిపి ప్రజా ప్రతినిధులు కన్నెత్తి చూడలేదని ఆరోపించారు. గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలే ఈరోజు రైతులు శాపంగా మారిందన్నారు. కాని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల అవసరాలు తీరుస్తూ ప్రజలకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్నామని అన్నారు. దారులు లేని పొలాలు సైతం బైక్ పై వెళ్లి పంట పొలాలను పరిశీలించారు. డ్రైన్ లోంచి నీళ్ళు బయటకు పోవటం లేదు రోజు వర్షం పడుతూ ఉండటంతో ఇంకా నీటి మట్టం పొలాల్లో పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం డ్రైన్లు క్లీన్ చేయక పోవడంతోనే ఈరోజు పంట పొలాలు నీట మునిగాయని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రాష్ట్రాన్ని నాశనం చేసిందని అన్నారు. రాష్ట్రంలో వర్షాలు మొదలై 10రోజులు అవుతుందని, పంట పొలాలు ఇంకా నీటిలోనే తేలి ఆడుతున్నాయని అన్నారు. ఇంతటి ఘోర నష్టానికి ఎప్పుడూ చూడలేదన్నారు. పకృతి వైపరీత్యాలు, గత వైసిపి ప్రభుత్వ పాలనలో డ్రైన్‌లు, ఇరిగేషన్ కాలువలు పట్టించుకోకపోవడం వల్లే ఇంతటి ఘోర విపత్తుకు దారి తీసిందన్నారు. ఆర్ఎం డ్రైన్, గంగోలు డ్రైన్ తెనాలి డ్రైన్లవైపు కనీసం కన్నెత్తి కూడా చూడలేదని అన్నారు. ఆ పాపమే రైతులకు శాపం అయిందన్నారు. వరదల వల్ల హార్టికల్చర్ పంటలు, వర్షాల వల్ల వరి పొలాలు దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రైతులను ఆదుకుంటామని చెప్పారు. చివరి ఎకరం వరకు న్యాయం జరిగే వరకూ రైతులకు అండగా ఉంటామన్నారు. రైతులకు నష్టం ఎన్యుమరేషన్ చేసే విషయంలో అధికారులు అందరూ చిత్తశుద్ధితో పని చేయాలని హెచ్చరించారు. ఏ ఒక్క రైతుకి అన్యాయం జరిగిన సహించేది లేదన్నారు.

దెబ్బతిన్న వరి పొలాలు పరిశీలిస్తున్న ఆనందబాబు

రోటరీ ఆధ్వర్యంలో రక్త దానం

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని ఒక ప్రైవేటు వైద్యశాల్లో రక్త హీనతతో బాధ పడుతున్న ఒబ్బినీడి వెంకాయమ్మకు ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా ఎక్కించాలని వైద్యుల సూచన మేరకు రోగి బంధువులు రోటరీ కార్యదర్శి చుండూరి మురళీకృష్ణను సంప్రదించారు. ఆయన అద్దంకి వాస్తవ్యులు చేబ్రోలు పాండురంగారావును ప్రోత్సహించి రక్తదానం చేయించారు. ఆయన ప్రోత్సాహంతో 429వ రక్తదానం సందర్భంగా చుండూరిని, రక్త దాత పాండురంగారావును రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందించారు. రక్త దానం మీద అపోహలు వీడి ఆపదలో అవసరమైన వారికి రక్త దానం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యవసర వస్తువులు తరలిస్తున్న దృశ్యం

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి - మేదరమెట్ల

ఇటీవల కురిసిన వర్షాలకు సంభవించి వరదలకు సర్వం కోల్పోయిన లంక గ్రామాల ప్రజలకు మేదరమెట్ల హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఐటీ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, రొట్టెలు, వృద్ధులకు దుప్పట్లను సోమవారం పంపిణీ చేశారు. హెల్ప్ సంస్థ డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో సమకూర్చారు.

అనగాని శివప్రసాద్‌ను కలిసిన కమిషనర్ సాంబశివరావు

కమిషనర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె

పురపాలక సంఘ నూతన కమిషనర్‌గా కాకర్ల సాంబశివరావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనంతరం రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గత ఐదు నెలలుగా ఇక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న బిఆర్ శేషాద్రి బదిలీపై డిఎంఎ కార్యాలయంకు పంపారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సాంబశివరావును కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, కౌన్సిలర్లు అభినందించారు.

10న పర్చూరులో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక బిఎఆర్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శేషు కుమారి సోమవారం తెలిపారు. 120కిపైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్హతలు, నైపుణ్యాన్ని బట్టి నెలకు రూ.10వేల నుండి రూ.20వేల వరకు నెలకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

జనసేన చెక్కులు పంపిణీ చేస్తున్న నాదెండ్ల మనోహర్

పంచాయతీలకు సాయం పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

వరద ప్రభావితమైన 400 పంచాయతీలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కొక్క పంచాయితీకి రూ.లక్ష చొప్పున ప్రకటించిన సహాయాన్ని మండల పరిధిలోని 18 పంచాయతీలకు చెక్కులను సర్పంచులకు పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, శాసన సభ్యులు నక్క ఆనందబాబు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తన్నేటి కృష్ణ ప్రసాద్ సోమవారం అందజేశారు.

లైబ్రరీకి పుస్తకాలు బహుకరిస్తున్న బుర్రా రత్నరాజు

లైబ్రరీకి పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి - నగరం

మండల కేంద్రం నగరంలోని శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, తెలుగు అధ్యాపకులు బుర్రా రత్నరాజు అనేక పుస్తకాలు సేకరించారు. బహు అరుదైన తెలుగు గ్రంథాలు కళాశాలపై అభిమానంతో సెక్రటరీ, కరెస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి చేతుల మీదుగా గ్రంథాలయంకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ లైబ్రరీ జ్ఞానాన్ని వ్యాప్తి చేస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు, పుస్తకాలు కొనుగోలు చేయలేని వారికి లైబ్రరీ ద్వారా ఉపయోగం పొందవచ్చని అన్నారు. లైబ్రరీలో పుస్తకాలు తీసుకొని చదువుకోవచ్చని అన్నారు. సెక్రటరీ కరెస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కళాశాల విశ్రాంత అధ్యాపకులు బుర్ర రత్నరాజు తెలుగు గ్రంథాలను లైబ్రరీకి బహుకరించడం అభినంద నీయమని అన్నారు. లైబ్రరీ అనేది కళాశాలకు గుండె, ఆత్మ వంటిదని అన్నారు. కొత్త ఆలోచనలతో విద్యార్థులకు జ్ఞానం పెంపొందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి వెంకటేశ్వరరావు, గ్రంథాలయ అధిపతి ఎస్ శ్రీనివాసరావు, సూపర్నెంట్ పి అమరేశ్వరెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌ఎంలతో మాట్లాడుతున్న ఎంఇఒ శ్రీనివాసరావు

హెచ్‌ఎంలకు అవగాహన

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక విద్యా వనరుల కేంద్రంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం విధి విధానాలపై ఎంఈఓ శ్రీనివాసరావు సోమవారం అవగాహన కల్పించారు. సోమవారం జరిగిన హెచ్ఎంల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత పాఠశాలలో అవలంబించాల్సిన ప్రభుత్వ విధి విధానాలను వివరించారు. పాఠశాలల్లో హెచ్‌ఎంలు స్కూల్ విజిట్ కార్యక్రమాలు, రికార్డుల పరిశీలన, మధ్యాహ్న భోజనం నిర్వహణ, పాఠశాల తనిఖీ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
5
మంగళవారం 10 సెప్టెంబర్ 2024

మహిళకు రక్తదానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పవన్‌ను అభినందిస్తున్న దృశ్యం

యర్రగొండపాలెం పట్టణంలోని రవీంద్ర ఉదయ్ సూపర్ స్పెషాలిటి వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఒక గర్భిణీ మహిళకు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం స్పందించింది. ఈ సంఘం ఉపాధ్యక్షుడు వేముల నరేష్ ఆధ్వర్యంలో సోమవారం యువజన సంఘం సభ్యుడు చందోలు పవన్ కుమార్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షుడు సుగ్రీవు శ్రీనివాసరావు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు కొత్త వినయ్ కుమార్, తుమ్మలపల్లి శ్రీనివాసులు, భవనాసి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా వినాయకచవితి వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎస్ఐ చౌడయ్య

వినాయకచవితి పందిళ్ల వద్ద కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలని, సౌండ్ సిస్టమ్స్, డీజేలను నిబంధనల మేరకే వినియోగించాలని యర్రగొండపాలెం ఎస్సై పి చౌడయ్య సోమవారం నిర్వాహకులకు సూచించారు. విగ్రహాల నిమజ్జనం వివరాలను, రూట్ మ్యాప్ తమకు అందజేస్తే ఆ మేరకు పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మండలంలో చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

వరద బాధితుల కోసం
రెండు స్కూల్ బస్సులు తరలింపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విజయవాడలోని వరద బాధితులకు నిత్యావసరాలు, ఆహారం అందజేసేందుకు యర్రగొండపాలెం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం రెయిన్‌బో ఉన్నత పాఠశాల, నలంద ఉన్నత పాఠశాలలకు చెందిన రెండు స్కూల్ బస్సులను ఒంగోలులోని కలెక్టరేట్‌కు తరలించారు. ఈ సంధర్భంగా ఎఈవో పి ఆంజనేయులు మాట్లాడుతూ కలెక్టరేట్ నుంచి నేరుగా విజయవాడలోని వరద బాధితులకు అందించేందుకు ఈ బస్సులను పంపినట్లు తెలిపారు. రెయిన్‌బో ఉన్నత పాఠశాల చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్, నలంద ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం పద్మజా ఓబుల్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

నగరంలో ప్రజాసమస్యలు పరిష్కరించండి

ఒఎంసి కమిషనర్‌కు సిపిఎం, సిపిఐ నేతల వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కమిషనర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ఒంగోలు నగరంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం, సిపిఐ ఒంగోలు నగర కమిటీల ఆధ్వర్యంలో సోమ వారం నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్, సిపిఐ నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ నగరంలో తీవ్రంగా ఉన్న తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు అందుబాటులో ఉన్నా సరఫరా వ్యవస్థలో లోపం వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి ఉందన్నారు. దీని మీద దృష్టి పెట్టి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేయాలని కోరారు. పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని కోరారు. వర్షపునీరు సాఫీగా బయటకు పోయేందుకు గాను నగరంలోని అన్నీ ప్రధాన కాలువల్లో పూడికతీత పనులు నిర్వహించాలని కోరారు. రోజువారీ మురుగు కాల్వల శుభ్రత మీద దృష్టి పెట్టాలన్నారు. నగరంలోని బాలాజీ నగర్, మర్రిచెట్టు అవతల శ్మశానాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున, వాటి బెడద నుంచి ప్రజలను, చిన్నపిల్లలను కాపాడాలని కోరారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. స్మార్ట్‌సిటి ఏర్పాటుకు నిధులు రాబట్టాలని కోరారు. తొమ్మిదో డివిజన్ రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ కాలనీ, జర్నలిస్ట్ కాలనీలలో మౌళిక వసతులు కలించాలని, ఆప్రాంతంలో వర్షపునీరు పోయే ప్రధాన కాలువ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరారు. నాయకులు వివరించిన సమస్యలపై స్పందించిన కమిషనర్ ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, సిపిఎం నాయకులు ఎస్ హనుమంతరావు, మారెళ్ల సుబ్బారావు, సిపిఐ నగర నాయకులు యు ప్రకాశరావు, ఎస్‌డి సర్దార్, కొత్తకోట వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను రవాణా చేసేవారు..

వాహనాలను రిజిస్టర్ చేసుకోవాలి: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉచిత ఇసుక విధానాన్ని క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగా ఇసుక రవాణా చేసే వారు వాహనాలను రిజిష్టర్ చేసుకోవాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, లారీ యజమానులకు సూచించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లా ఇసుక సమన్వయ శాఖల అధికారులు, లారీ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఉచిత ఇసుక విధాన పాలసీపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత ఇసుక విధానంలో కొత్త మార్గదర్శకాల మేరకు పంపిణీ ఉంటుందన్నారు. పూర్తి పారదర్శకత, జవాబుదారీతనంతో ఉచిత ఇసుక పంపిణీ జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆన్‌లైన్ ద్వారా లారీ యాజమాన్యాలు తమ వాహనాలను రిజిష్టర్ చేసుకోవాలన్నారు. సమావేశంలో మైనింగ్ డిడి జగన్నాథరావు, ఇరిగేషన్ ఎస్ఈ మురళి కష్ణ, మార్కాపురం మైనింగ్ ఎడి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరి అని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కెవి సుబ్బమ్మ తెలిపారు. సోమవారం యర్రగొండపాలెం మండలంలోని గోళ్లవిడిపిలోని అంగన్‌వాడీ (ఎస్సీ) సెంటర్‌లో పోషకాహార మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కెవి సుబ్బమ్మ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో ముఖ్యమన్నారు. పౌష్టికాహారం తీసుకోవడంతో గర్భిణులు, పుట్టబోయే బిడ్డ, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త గీతతో పాటు బాలింతలు, గర్భవతులు, చిన్నారులు పాల్గొన్నారు.

కొలుకులలో..

యర్రగొండపాలెం మండలంలోని కొలుకుల గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషకాహార మాసోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్‌పిహెచ్ ఎస్ బాషా, ఎమ్ఎల్‌హెచ్‌పి జాస్మిన్, సార్డ్స్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ ఎం సుధాకర్, ఏఎన్ఎమ్ వెంకటరమణ, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

మంత్రి అనగాని ఓఎస్డీగా సుబ్బారావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓఎస్డీ సుబ్బారావు

రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఓఎస్డీగా రిటైర్డ్ ఐఏఎస్ బి.సుబ్బారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గత నెలాఖరులోనే బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్‌గా సుబ్బారావు ఉద్యోగ విరమణ తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం నౌడూరు గ్రామానికి చెందిన సుబ్బారావు డిప్యూటీ తహశీల్దారుగా ఉద్యోగంలో చేరి తహశీల్దార్, ఆర్డీవో, జిల్లా రెవిన్యూ అధికారి, జాయింట్ కలెక్టర్‌గా రెవెన్యూ అంశాల్లో అపార అనుభవాన్ని గడించారు. గతంలో చిన్న పొదుపు మొత్తాలు డిప్యూటీ డైరెక్టర్‌గా, ఈ సేవా ఓఎస్డీగా, జిల్లా పర్యాటక అధికారిగా, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్‌గా, ఏపీ ఐఐసి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ గా, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఎస్టేట్ ఆఫీసర్‌గా, గుంటూరు, క్రిష్టా జిల్లాలకు జడ్పీ సీఇవోగా కూడా పనిచేశారు.

'వాసవి' ఉపాధ్యాయులకు 'బెస్ట్ టీచర్' అవార్డు

ప్రజాశక్తి-మార్కాపురం

అవార్డులు పొందిన ఉపాధ్యాయులు

మార్కాపురం పట్టణంలోని వాసవి విద్యానికేతన్ స్కూల్ ఉపాధ్యాయులు పలువురు బెస్ట్ టీచర్ అవార్డులు పొందారు. ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్' (ఎపిపియుఎస్ఎంఎ) ప్రకాశం జిల్లా తరపున ఒంగోలులో ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో ఆదివారం అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఆయన సతీమణి నాగసత్యలత ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రైవేటు ఉపాధ్యాయుల ప్రతిభను గుర్తించి అవార్డులతో సత్కరించేందుకు శ్రీకారం చుట్టిన 'ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్' (ఎపిపియుఎస్ఎంఎ) సంఘాన్ని అభినందించారు. మార్కాపురంలోని వాసవీ విద్యానికేతన్ పాఠశాలలో అవార్డులు పొందిన ఉపాధ్యాయులు ఓ.అపర్ణ, జాస్మిన్ లింకన్, రహీమున్నిషాలను ప్రత్యేకంగా అభినందించారు. బెస్ట్ టీచర్స్ అవార్డు అందుకున్న సందర్భంగా ఆ పాఠశాలలో సోమవారం జరిగిన ప్రత్యేక కారక్రమంలో ఆ పాఠశాల డైరెక్టర్-ప్రిన్సిపల్ కందేపు రంగయ్య ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు హ్యాడ్స్ ఆఫ్ కాంపిషన్ ప్రాజెక్టు మేనేజర్ కటికల విజయకుమారి ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కందుల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఎయిడ్స్ నివారణ గురించి విపులంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సావిత్రి, అధ్యాపకులు డాక్టర్ కె విజయబాబు, షేక్ అక్రమ్, ఎన్ జయసింహ, జి రమేష్, అతిథి ఆధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విలువలకు కట్టుబడిన పత్రిక 'ప్రజాశక్తి'

వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ సభలో సిఐ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-పొదిలి

ప్రజాశక్తి వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న సిఐ వెంకటేశ్వర్లు

విలువలకు కట్టుబడిన పత్రిక ప్రజాశక్తి అని, ప్రజాశక్తి దినపత్రిక రోజురోజుకూ దినదినాభివృద్ధి చెందుతోందని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.వెంకటేశ్వర్లు అన్నారు.పట్టణంలోని రథం రోడ్‌లో ఎన్‌జిఓ హోంలో ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిఐ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పాఠకులకు నిరంతరం ప్రజాశక్తి సమగ్రమైన విశ్లేషణలు, వ్యాసాలు అందిస్తోందన్నారు. 44 ఏళ్లుగా ఎన్నో ఒడిదుడుకులు అధిగమిస్తూ, రంగుల్లో జిల్లా పేజీలు ఇస్తూ ఇతర పత్రికలకు పోటీగా ప్రజాశక్తి అభివృద్ధి చెందడం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తహశీల్దారు ఎంవి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 44 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ప్రజాశక్తి విలేకరులు, సిబ్బంది నిబద్ధత, నిజాయితీ, అంకితభావంతో పని చేయడం వారి సామాజిక దృక్పథానికి నిదర్శనమని అన్నారు. సమస్యలు గుర్తించి ముందుగా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే దిశగా ముందడుగు వేయడంలో ప్రజాశక్తి పాత్ర మరువలేనిదని అభిప్రాయపడ్డారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం, ప్రజా సమస్యలపై పోరాటం అనే అంశాలలో ప్రజాశక్తి విలేకరుల కృషి ఎంతో ఉన్నతమైనదని అన్నారు. అధికార యంత్రాంగాన్ని సమస్యలపై దృష్టి మరలించడంలో పత్రిక ఎంతో కృషి చేస్తోందన్నారు. నగర పంచాయతీ కమిషనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణంలో ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ ప్రజాశక్తి అభివృద్ధిలో పాత్రికేయులు, సిబ్బంది కృషి కీలకమని అన్నారు. కరోనా వంటి కష్టకాలంలో ఆర్థిక పరిస్థితులను అధిగమించి ఇతర పత్రికలకు దీటుగా నిలబడిన ప్రజాశక్తి దినపత్రిక మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల రహదారులు, పట్టణ ట్రాఫిక్, పొదిలి ప్రాంత సాగు తాగునీటి సమస్యలపై ప్రజాశక్తి కథనాలు ఆకట్టుకునేలా ఉన్నాయని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక సీనియర్ జర్నలిస్టు నర్రా వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత షేక్ ఖాదర్ బాషా, పొదిలి నగర పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ మారుతిరావు, మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలానిబాషా, కొనకనమిట్ల రిపోర్టర్ పి బాలనర్సయ్య, సిఐటియు జిల్లా నాయకులు తాండవ రంగారావు, డికెఎం రఫీ, జిల్లా రైతు సంఘం కార్యదర్శి జి బాలనాగయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య, స్థానికులు పాల్గొన్నారు.

అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని కలెక్టర్ జె వెంకట మురళి కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి పత్రాల ద్వారా విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చెప్పారు. ఇటీవల జిల్లా సంయుక్త కలెక్టర్‌గా నియమితులైన ప్రకార్ జైనను జిల్లా అధికారులందరికీ కలెక్టర్ పరిచయం చేశారు. వరద విపత్తు నిర్వహణలో సంయుక్త కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులంతా తమ విధులను సమర్థంగా నిర్వహించారని ప్రశంసించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రతిరోజు ఆన్‌లైన్‌లో వచ్చిన పిజిఆర్ఎస్ అర్జీలను పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్‌పై మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు నిర్దిష్టంగా ఉండడం ద్వారానే కొన్ని అర్జీలు పునరావతం అవుతున్నాయన్నారు. ఇప్పటికే 78అర్జీలు పునరావతం అయ్యాయన్నారు. అర్జీలు పెండింగ్లో ఉండరాదని ఆదేశించారు.

ప్రజల నుంచి అర్జీలు తీసుకుంటున్న కలెక్టర్ జె వెంకట మురళి

కంటిమీద కునుకు లేకుండా పనిచేసిన అధికారులు

వరద విపత్తు ఎదుర్కోవడానికి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులంతా కంటిమీద కునుకు లేకుండా పనిచేశారని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయడం ద్వారా లంక గ్రామాల్లో ఒక మరణం నమోదు కాలేదని తెలిపారు. శతాబ్ద కాలం తర్వాత 11.50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించినప్పటికీ అందరూ సమన్వయంతో పనిచేశారన్నారు. విద్యుత్, తాగునీరు, రహదారుల పునరుద్ధరణకు అధికారులు విశేషంగా కషి చేశారన్నారు. విస్తృతంగా వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో గుండెపోటు వచ్చిన వ్యక్తిని, పక్షవాతం వచ్చిన వ్యక్తిని, గర్భిణీ మహిళను, పాము కాటు వేసిన వ్యక్తిని ప్రాణాలతో కాపాడామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు తీసుకోవడంపై ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గరికపాటి రాజారావు వర్ధంతి

ప్రజాశక్తి - అద్దంకి

అభ్యుదయవాది, రచయిత, నటుడు గరికపాటి రాజారావు వర్ధంతిని సందర్భంగా సోమవారం సమాజ పురోగతి, అభివృద్ధికి నాటక రంగ ప్రముఖ పాత్ర వహించిందని విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మరాజు నాగేశ్వరరావు తెలిపారు. నాటక రంగంపై అనేక అంశాలను ఆయన ప్రస్తావించారు. సమ సమాజం కోసం విప్లవ భావాల్లోంచి పుట్టినవే సాంఘిక నాటకాలు. ఆనాటి సమాజంలో కన్యాశుల్కం నాటిక అనే సాంప్రదాయ మూఢాచారాలను వెలికి తీసి సమాజాన్ని ఉత్తేజపరిచింది. కన్యాశుల్కం నాటిక రచయిత గురజాడ అప్పారావు అప్పటి సమాజ స్థితిగతులను పరిశీలించి అక్షర రూపం ఇస్తే దానికి కళాకారులు జీవం పోసి ప్రదర్శిస్తే వచ్చిన ప్రజా చైతన్యం సమాజంలో అనేక మార్పులను తెచ్చింది. స్త్రీ జనాభా తక్కువగా ఉన్నప్పుడు కన్యాశుల్కం, పురుష జనాభా తక్కువగా ఉన్నప్పుడు వరకట్నం ఆచరణలో ఉంది. ప్రముఖ నటుడు, రచయిత గరికపాటి రాజారావు రచించిన ఆరని కన్నీరు, విధి వంచితులు, రాతి గుండెలు వంటి కుటుంబ సంబంధమైన నాటకాలు ప్రదర్శించారు. చైర్మన్, దొంగ వీరుడు, లంకె బిందెలు వంటి నాటికలు సమాజానికి మంచి సందేశాన్నిచ్చాయి. ప్రజా నాట్య మండలి కళాకారులు అనేక సందేశాత్మకమైన నాటకాలను ప్రదర్శింపజేస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. జగన్నాథ రథచక్రాలు, పడమట గాలి నాటికలు ముఖ్యమైనవిగా చెప్పవచ్చు. నాటక రంగం వలన ఎంతో మంది కళాకారుల నైపుణ్యాలను వెలికి తీయవచ్చు. సమాజంలో రుగ్మతలను చాటి చెప్పడానికి, సమాజాన్ని జాగృతం చేయడానికి నాటకాలు ఎంతో ఉపకరిస్తాయని తెలిపారు.

పశువులకు దానా పంపిణీ చేసిన నక్క ఆనందబాబు

పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని జువ్వలపాలెం గ్రామంలో సంఘం మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరద ముంపు గ్రామాల్లో పశువుల దాణా శాసన సభ్యులు నక్క ఆనందబాబు సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, విఆర్ కె ఇంటర్నేషనల్ స్కూల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేములపల్లి రవి కిరణ్, సంఘం డైరీ డైరెక్టర్ గుత్తికొండ జ్ఞానానంద భగవాన్, జువ్వలపాలెం మాజీ సర్పంచ్ యార్లగడ్డ శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇస్లాంపేటలో ఇళ్ళ ముందు ప్రవహిస్తున్న మురుగు

ఇస్లాంపేట ఇళ్లలోకి మురుగునీరు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లు పంచాయితీ పరిధిలోని ఇస్లాంపేటలో ఇళ్ళ ముందే మురుగు ప్రవహిస్తుంది. సాధారణ వర్షం పడిన ఆ మురుగునీరు ఇళ్లలోకి ప్రవహిస్తుందని ఆ ప్రాంత మహిళలు వాపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న సైడులు కాల్వలో మురుగు పూడిక తీయపోవటంతో రోడ్డపైనే మురుగునీరు ప్రవహిస్తుందని మహిళలు తెలిపారు. ఒక మోస్తరు వర్షం పడితే రోడ్డపై మురుగు ఇళ్లలోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆ ప్రాంతం దుర్వాసన వస్తుందని చెబుతున్నారు. దోమలకు ఆవాసాలుగా మారి పిల్లలు, వృద్ధులు తేడా లేకుండా రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. పంచాయితీ అధికారులు తమ కాలనీలో మురుగు నీటిని తొలగించి కాల్వలు శుభ్రం చేయాలని కోరుతున్నారు.

అంతర్‌జిల్లా ఆటల పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు అంతర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. బాల్ బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ పోటీల్లో చెరుకుపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏమినేని రిష్మిక్ ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయికి ఎంపికై కాకినాడ జిల్లా అన్నవరంలో జరిగే అంతర్ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున ప్రాతినిధ్య వహించనుంది. నరసరావుపేటలో జరిగిన సబ్ జూనియర్ బాలికల ఖోఖో విభాగంలో కాటూరి వాసంతి, పెద్దపల్లి వర్ష గుంటూరు జిల్లా స్థాయిలో ఎంపికైన ప్రకాశం జిల్లా జె పంగులూరులో నిర్వహించే అంతర్ జిల్లా స్థాయిలో ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం కాటూరి లక్ష్మీనారాయణ, పిఇటి కాటూరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

అంతర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఈతకు వెళ్లి యువకుడు మృతి

ప్రజాశక్తి - ముండ్లమూరు

ఈతకు వెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని భీమవరంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కోయ అంజయ్య, పూర్ణ దంపతుల పెద్ద కుమారుడు కోయ బ్రహ్మం (19) తన స్నేహితులు బొట్ల గోపీచంద్, నలబోతు భాను కలిసి గ్రామ సమీపంలో ఈదర వాగుకు ఈతకు వెళ్లారు. కోయ బ్రహ్మం ఈత కోసం వాగులోకి దిగి గల్లంతయ్యాడు. ఒడ్డున ఉన్న స్నేహితులు కేకలు వేయడంతో చుట్టుపక్కల పొలాల్లోని వాళ్ళు, గ్రామంల్లోని వాళ్ళ వచ్చి బ్రహ్మంను బయటకు తీశారు. అయితే అప్పటికే అతను మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వై నాగరాజు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వర్షాల సమయంలో పిల్లల్ని జాగ్రత్తగా గమనించాలని సూచించారు. నీటి కుంటలు, వాగులు, చెరువుల్లో ఈతకు వెళ్లనివ్వద్దని చెప్పారు. వర్షాలకు ఎంత లోతు ఉంటుందో తెలియక ఇలాంటి ప్రమాదాలకు గురవుతారని సూచించారు. చేతికంది వచ్చిన కుమారుడు మృతి చెందడంతో తల్లి, దండ్రులు అల్లాడిపోతున్నారు.

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలి..

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని, దీంతో ప్రజలకు రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని, వెంటనే గ్రామాల్లో పారిశుధ్యం మెరు గుపర్చి అంటు రోగాలు ప్రబలకుండా చూడాలని పలు వురు సర్పంచులు, ఎంపిటిసిలు అధికారులను కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాలు లో ఎంపీపీ వై ఎలమంద అధ్యక్షతన సోమవారం మండ ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పారిశుధ్యంపై అధికారులను నిలదీశారు. గ్రామాల్లో తక్షణమే పారిశుధ్యం మెరుగుపర్చాలని కోరారు. దోమల నివారణకు పాగింగ్ చేపట్టాలని ఎంపిడిఓ జి లక్ష్మీదేవి ఆదేశించారు. రైతులు పంటలపై ఈ క్రాప్ నమోదు చేసుకుంటేనే పంటల భీమా వర్తిస్తుందని ఎఓ లావణ్య తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించినందున డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పిహెచ్‌సి డాక్టర్ నిర్మల్ కుమార్ తెలిపారు. పాత మాగులూరు గ్రామంలో ఒకరికి చికెన్ గున్యా, సంతమాగులూరులో మరొకరికి డెంగ్యూ వ్యాధి సోకి సాధారణ స్థితిలోకి వచ్చారని అన్నారు. ప్రజా ప్రతినిధులు సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టినట్లు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు సహకరించాలని ఎంఈఓ వి కోటేశ్వరరావు కోరారు. గత ప్రభుత్వంలో 40శాతం నిర్మాణ పనులతో ఆగిపోయిన ఇండ్లకు బిల్లులు మంజూరు అవుతున్నాయని హౌసింగ్ ఎఇ రమణా నాయక్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామంలో 2 లేదా 3 మహిళా రైతు సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెలుగు ఎపిఎం డి మస్తాన రావు తెలిపారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, ప్రత్యేక రుణాలు అందజేస్తామని అన్నారు. ఈనాం భూముల రైతులకు త్వరలోనే పట్టాలు మంజూరు చేయనున్నట్లు తహశీల్దారు కె రవిబాబు తెలిపారు. సిడిపిఓ డి సుధ, ఈఓఆర్‌డి శివరాం ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రమీల, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ జి లక్ష్మీదేవి

మినుము పైరు పరిశీలిస్తున్న ఎఓ సుబ్బారెడ్డి

మినుములో పసుపు తెగులు నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పంగులూరు

మినుము పైరులో పసుపు రంగు తెగులు నివారణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎఓ డి సుబ్బారెడ్డి కోరారు. మండలంలోని రేణింగవరంలో రైతులు సాగు చేసిన మినుము పంటను ఆయన సోమవారం పరిశీలించారు. పసుపు రంగు తెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మినుము పైరు ప్రస్తుతం 30 నుండి 65 రోజుల దశలో ఉందని అన్నారు. ఈ దశలో అక్కడక్కడ రసం పీల్చే పురుగులైన తెల్ల దోమ ఆశించి ఆకులు పసుపు రంగులో మారుతున్నాయని అన్నారు. ఆకులు పసుపు రంగులోకి మారడం వల్ల పైరు నష్టపోయే అవకాశం ఉందని చెప్పారు. దీని నివారణకు క్రిమిసంహారకమైన తెల్ల దోమను చంపటానికి అజాడి రాక్టిన్ 0.03 డబ్ల్యూఎస్‌పి ఐదు గ్రాములు లేదా 101 లేదా మిథైల్ డెమెటాన్ 25 ఇసిని 1.6 ఎంఎల్/1 లేదా దయో మెథక్సాం 25 డబ్ల్యూజిని 2జి/లిఫ్ట్ పిచికారి చేయాలని చెప్పారు. దీని ద్వారా వ్యాధి ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు.

అత్యాచారం కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని మారెళ్ళ గ్రామానికి చెందిన మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి అత్యాచారం చేసి గర్భవతిని చేసిన కేసులో నిందితుడైన శ్రీరామ్ జాన్ హైడ్ (చెర్రీ) అనే అతనిని అరెస్ట్ చేసినట్లు దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ తెలిపారు. గత నెల 20న మైనర్ బాలిక నిందితునిపై ఫిర్యాదు చేయగా ఎస్ఐ వై నాగరాజు కేసు నమోదు చేశారు. అప్పటి నుండి నిందితుడు తప్పించుకొని తిరుగుతుండగా వేంపాడు రోడ్డులో సోమవారం అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి దర్శి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ వై నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం ప్రదేశాల్లో పటిష్ట బందోబస్తు

- జిల్లాలో సుమారు 1,536 వినాయక విగ్రహాల ఏర్పాటు
- రక్షణ చర్యలు తీసుకున్నామన్న ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లా వ్యాప్తంగా 1,536 వినాయక విగ్రహాలను భక్తులు ఏర్పాటు చేసుకున్నట్లు ఎస్పి తుషార్ డూడి తెలిపారు. వినాయక విగ్రహాల నిమర్జనం ప్రదేశాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగిన రక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని సూర్యలంక, వాడరేవులలో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశాలను ఆయన సోమవారం పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు తీసుకున్న భద్రత చర్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకున్న ముందస్తు చర్యల గురించి చర్చించి సూచనలు చేశారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి వచ్చే వాహనాల రద్దీకి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరుస క్రమంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయించాలన్నారు. నిమజ్జనం చేయడానికి తీసుకువచ్చే వినాయకుని విగ్రహంతో పాటు ఎక్కువమంది స్థానిక భక్తులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వారందరిని నిమజ్జనం జరిగే ప్రదేశానికి అనుమతిస్తే ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కనుక విగ్రహంతో పాటు ఐదు నుండి పది మందిని మాత్రమే అనుమతించాలన్నారు. మహిళలు, పిల్లలు, మద్యం సేవించిన వారిని అనుమతించరాదన్నారు. నిమర్జనానికి వెళ్లే వాహనాలు, నిమజ్జనం ముగించుకొని వచ్చే వాహనాలు వేరు మార్గాలలో ప్రయాణించే విధంగా చూసుకోవాలన్నారు. వీలైనంతవరకు రాత్రి 10 గంటలలోపు నిమజ్జనాలు ముగిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జనం అనంతరం స్నానాలు ఆచరించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రక్షణ పరంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది 24/7 నిమజ్జనం ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భక్తులు స్వేచ్ఛగా, సురక్షితంగా నిమజ్జనం నిర్వహించేందుకు అనువైన పరిస్థితులు కల్పించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం 341 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారని అన్నారు. సూర్యలంక, వాడరేవు ఇతర సముద్రతీర ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో వినాయక విగ్రహాలను నిమర్జనాలు జరుపుతారన్నారు. జిల్లా పరిధిలోనే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి సైతం అధికసంఖ్యలో వినాయక విగ్రహాలు నిమర్జనానికి తీసుకొని వస్తారన్నారు. గజఈతగాళ్లను నియమించి, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచామన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాల ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్, జిల్లా ఎస్‌బి ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ గంగాధరరావు, చీరాల రూరల్, వేటపాలెం ఎస్ఐలు వున్నారు.

చీరాల : వినాయక నిమజ్జనాల్లో ఎలాంటి అపసృతులు తలెత్తకుండా పోలీసు నిబంధనలు పాటించాలని ఎస్‌పి తుషార్ డూడి సూచించారు. మండలంలోని వాడరేవు సముద్ర తీరంలో జరుగుతున్న వినాయక నిమజ్జనాల ఏర్పాట్లు ఆయన సోమవారం పరిశీలించారు. రామాపురం, వాడరేవు సముద్ర తీర ప్రదేశాలను ఆయన సందర్శించారు. ఆయన వెంట డిఎస్పి జగదీష్ నాయక్, రూరల్ సిఐ ఎం సత్యనారాయణ, చీరాల రూరల్ ఎస్ఐ శివకుమార్, వేటపాలెం ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రేపల్లె : వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని ఆర్‌డిఒ బిఎస్ హేలా షారోన్ సిబ్బందికి సూచించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విగ్రహాల నిమజ్జనాల్లో ఎలాంటి అపశ్రుతులు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల రాకపోకలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన సమయంలో చిన్న పిల్లలు, మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించ వద్దన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, ఫ్లడ్ లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కృష్ణా నదిపై ఉన్న పెనుమూడి వారధి ముఖ్యమైన ప్రాంతమని అన్నారు. ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఈ ప్రాంతాల్లోనే నిమజ్జనాలు చేస్తారన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. విగ్రహాలను కాలువలు, చెరువులు, నదుల వద్ద నిమజ్జనం చేసే ప్రాంతాలను ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు ముందుగానే గుర్తించి కట్టుదిట్టమైన జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు. నిమజ్జనం కోసం వచ్చే భక్తులు, విగ్రహ కమిటీలు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు, తహశీల్దారు ఎం శ్రీనివాసరావు, పట్టణ సీఐ మల్లికార్జునరావు, రూరల్ సీఐ సురేష్ బాబు, మండలం ప్రత్యేక అధికారి పానకాలరావు, నదీ పరివాహక ప్రాంత అధికారి నాగేశ్వర నాయక్, పంచాయతీ కార్యదర్శిలు, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పర్చూరు : గణేష్ నిమజ్జనం వద్ద విగ్రహ కమిటీ సభ్యులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని బాపట్ల డిఎస్పి గోగినేని రామాంజనేయులు అన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నిత్యం తనిఖీ చేస్తూ ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని జాగర్లమూడి గ్రామానికి సంభందించి నమోదైన ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు విచారణలో భాగంగా సోమవారం పర్చూరు వచ్చినట్లు ఆయన తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జనాన్ని నిర్వహించే తేదీ, సమయం, ప్రదేశాల వివరాలను కమిటీ సభ్యులు ముందుగానే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అనుమతించిన లౌడ్ స్పీకర్ల కంటే ఎక్కువ ధ్వని వచ్చే లౌడ్ స్పీకర్లను ఉపయోగించ వద్దని అన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్టూరు రూరల్ సిఐ జిఎల్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నిమర్జన ప్రదేశాలను పరిశీలించిన ఎస్పీ తుషార్ డూడి

అధికారుల సమావేశంలో ఆర్‌డిఒ హేలాషారోన్

సిబ్బందితో మాట్లాడుతున్న డిఎస్‌పి రామాంజనేయులు

జిల్లా పోలీస్ కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

ఫిర్యాదులు విచారించి బాధితులకు న్యాయం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఫిర్యాదుదారుల నుంచి వస్తున్న సమస్యలను చట్టపరంగా విచారించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక నేరాలు, భూ వివాదాలు, మరికొన్ని ఇతర సమస్యలతో వచ్చిన ప్రజలు ఎస్పీకి విన్నవించుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 42మంది ఫిర్యాదుదారులు ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. ఎస్పీ వారి సమస్యలను క్షుణ్ణంగా విని, వినతులను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి త్వరిత గతిన విచారించి నిర్దిష్ట గడువులోపు చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబందించిన నివేదికను కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్, ఎస్ఐ సురేష్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపిర్యాదుల వేదికలో వినతులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ హేలాషారోన్

ప్రజాఫిర్యాదులకు తక్షణ పరిష్కారం

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రజాసమస్యల పిర్యాదులను ఆర్‌డిఒ హేలా షారోన్ సోమవారం స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు అర్జీలు వచ్చాయని ఆమె తెలిపారు. పట్టణంలోని 9వ వార్డుకు చెందిన ఆలపాటి రమేష్ బాబు తన తండ్రి నుండి 500 చదరపు గజాల ఇండ్ల స్థలం సంక్రమించిందని, దానిలో 333చదరపు గజాల స్థలం అమ్ముకొనగా 167 చదరపు గజాల స్థలం ఉన్నదని తెలిపారు. ఆ స్థలం కొలతల దాఖలా తగ్గుతున్నదని, సదరు స్థలంను సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని కోరినట్లు తెలిపారు. 27వ వార్డుకు చెందిన మంగనేని రత్తయ్య రేపల్లె సర్వేనెంబర్ 142/8లో తనకు గల 223 చదరపు గజాల స్థలం ఎండోమెంట్ భూమిగా నమోదైనందున సర్వే నెంబర్ 22ఎ జాబితా నుండి తొలగించాలని కోరినట్లు తెలిపారు. 12వ వార్డు నుండి రేపల్లె సర్వేనెంబర్ 244 / 1, 2, 3, 4,లో 0.075 సెంట్లు ఇంటి స్థలంకు తూర్పు వైపున హద్దుదారుడు ఆక్రమించారని తన స్థలంను సర్వే చేసి హద్దులు చూపించాలని కోరుతూ అర్జీలు అందాయని తెలిపారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షపు నీట మునిగిన గృహాలు

వరద కారణంగా దెబ్బతిన్న గృహాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణానదికి సంభవించిన వరదల కారణంగా భట్టిప్రోలు మండలంలోని చింతమోటు, పెదలంక, పెసర్లంక, ఓలేరు, పల్లెపాలెం గ్రామాల్లో 121 గృహాలు దెబ్బతిన్నట్లు తహశీల్దారు మేకా శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. చింతపండులో 420 గ్రహాలు ఉండగా వాటిలో కచ్చా గృహాలు 13, ఆరు గుడిసెలు పూర్తిగాను దెబ్బతిన్నట్లు తెలిపారు. పెదలంకలో 548 గృహాలు ఉండగా వాటిలో కచ్చా గృహాలు 76, గుడిసెలు ఐదు పూర్తిగా దెబ్బతిన్నట్లు చెప్పారు. పెసర్లంకలో 9పక్కా గృహాలు పాక్షికంగా, 11 కచ్చా గృహాలు, రెండు గుడిసెలు పూర్తిగా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఓలేరు, పల్లెపాలెంలో 99 గృహాలు ఉండగా వాటిలో ఒక పక్కా ఇళ్లు పాక్షికంగా, మూడు కచ్చా గృహాలు దెబ్బతినగా, ఆరు గుడిసెలు పూర్తిగా దెబ్బతిన్నట్లు వివరించారు. ఈ నాలుగు గ్రామాల్లో పూర్తిగా, పాక్షికంగా 121గృహాలు దెబ్బతిన్నట్లు నమోదు చేసినట్లు చెప్పారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

అమృతలూరులో పారిశుధ్య నిర్వహణ

ప్రజాశక్తి - అమర్తలూరు

అమృతలూరు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు సర్పంచ్ దేవరకొండ రాము తెలిపారు. తుఫాను వల్ల గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు అమృతలూరు నందు పూర్తిగా 14వార్డులు సోమవారం నుంచి దళితవాడ నుంచి అధిక కూలీలను తెప్పించి కచ్చా కాలువలు తీయిస్తున్నట్లు తెలిపారు. బ్లీచింగ్ చల్లి శానిటేషన్ చేయించినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జెఎఎ తిరుమలరావు, బిల్ కలెక్టర్ రిజ్వాన్ బాబు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

తౌడు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

దాణా అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వాసవినగర్ హరిహర గోకులంలోని గోవులకు రోటరీ మిత్రుల సౌజన్యంతో రూ.10వేల విలువైన 6 బస్తాల తౌడు దాణాను సోమవారం వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి మన సమాజంలో గోవు పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. దేవపాలన మాట్లాడుతూ భారతీయ జీవన విధానంలో గోవుకి ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని అన్నారు. గోశాల నిర్వహిస్తున్న సుబ్బారావును అభినందించారు. చంద్రమౌళి, రోటరీ సెక్రటరీ చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీకృష్ణ, జి సుబ్రహ్మణ్యం, ఎ శ్రీనివాసరావు, నాగసూరి సుబ్బారావు, గోశాల సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

ఉచిత ఇసుక విధానంలో

రవాణా ఛార్జీలను తగ్గించడమే లక్ష్యం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉచిత ఇసుక విధానంలో వాహ నాల రవాణా ఛార్జీలను తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఉచిత ఇసుక విధా నంపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో సోమవారం జరిగింది. కలెక్టర్ మాట్లా డుతూ ఇసుక రేవుల వద్ద వాహనదారులు గం టల తరబడి నిల్చునే పరిస్థితి లేకుండా ప్రభు త్వం చర్యలు తీసుకుం టుందన్నారు. ఇందులో భాగంగా ఇసుక రవాణా ఛార్జీలను తగ్గిస్తూ జిల్లా స్థాయి కమిటీ నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. 4.5 మెట్రిక్ టన్నుల ఇసుక 10 కిలోమీటర్లలోపు ఒక ట్రాక్టర్ రవాణా ఖర్చు కేవలం రూ.549 నిర్ణయించామన్నారు. అలాగే 20 కిలోమీటర్లకు రూ.1,098 ధర, 30 కిలో మీటర్లకు రూ.1,647 ధర, 40 కిలోమీటర్ల వరకు రూ.2,196 ధర, 40 కిలోమీటర్లు దాటితే కిలోమీటర్‌కు ఆరు రూపాయల చొప్పున ధర ఉంటుం దన్నారు. ఆరు టైర్ల వాహనానికి, 10 టైర్ల వాహనానికి ధరలను నిర్ణయించామ న్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకార్‌జైన్, మైన్స్ ఎడి రాజేష్, ఆర్ టి ఓ, వాహ నాల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.